## మూడు గంటల కరెంటుతో ఎవుసం ఖతమే..



నెక్కొండ: కాంగ్రెస్సోళ్లు మూడు గంటల కరెంటు ఇత్తామంటే రాష్ట్రంలో ఎవుసం ఖతమే. సీఎం కేసీఆర్ 24గంటల కరెంట్ ఇస్తుండటంతో రెండు పంటలు గ్యారెంటీగా పండిస్తున్నాం. మూడు గంటల కరెంట్ ఇస్తే అందరూ ఒక్కసారి మోటర్లు ఆన్ చేయాల్సి వస్తది. మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతయి. గతంలో కాంగ్రెస్ హయాంలో కరెంట్ సక్కగా రాక పంటలు ఎండిపోయాయి. మళ్లా 10హెచ్‌పీ మోటర్లంటే సన్నకారు, చిన్నకారు రైతులు లక్షదాక పెట్టుబడి పెట్టుకోలేరు. 3 లేదా 5 హెచ్‌పీ మోటర్లతోనే బావులకాడ సాగుద్ది. ఐదు ఎకరాల్లోపు ఉన్న రైతులు 10హెచ్‌పీ విద్యుత్ మోటర్లతో సాగుచేయలేరు. రైతులను ముంచే కాంగ్రెస్ విధానాలు వద్దు.

*- పోరండ్ల రాంచందర్, రైతు, పెద్దకొర్పోలు, నెక్కొండ మండలం*

## ధరణితో భూములకు విలువ పెరిగింది



ఖానాపురం: తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌లో భూమి పట్టా చేసుకోవడం సులభతరం కావడంతో భూముల విలువ పెరిగింది. రైతులే నేరుగా మీ సేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకుని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి అరగంటలో పట్టా చేసుకుని పాస్‌బుక్ పొందుతున్నారు. కాంగ్రెస్ నాయకులు ధరణిని రద్దు చేస్తామంటున్నారు. పటేల్, పట్వారీ వ్యవస్థ అమలు చేస్తే మళ్లీ పాతరోజులు వస్తాయి. గ్రామాల్లో పైరవీకారులదే పెత్తనం అయితది. కాంగ్రెస్ రైతుల భూములను గుంజుకునేందుకు ధరణిని ఎత్తేస్తామంటున్నది. రైతులు సంతోషంగా బతకడం కాంగ్రెస్‌వాళ్లకు ఇష్టంలేదనుకుంటా. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలి.

*- తొట్ల సాంబయ్య, రైతు, ఖానాపురం మండలం*



## ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించాలి

- కలెక్టర్ పీ ప్రావీణ్య
- సదస్సును పరిశీలించిన కలెక్టర్

నర్సంపేట రూరల్, నవంబర్ 2: ఎన్నికల విధులను పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులు బాధ్యతగా, సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మండలంలోని లక్నెపల్లి శివారు బాలాజీ ఇంజినీరింగ్ కళాశాలలో పోలింగ్ అధికారులకు, సహాయ పోలింగ్ అధికారులకు ప్రత్యేక ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ ఫెసిలిటేషన్ సెంటర్‌ను కలెక్టర్ సందర్శించారు. ఈసందర్భంగా పీవో, ఏపీవోలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారుల విధులు కీలకమన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల నియమాలను విధిగా పాటించాలని కోరారు. ఎన్నికల సంఘం జారీ చేసిన నూతన నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు. ఎన్నికల విధులకు నియామకమైన ఉద్యోగులు, సిబ్బంది ఏ పార్టీలు, అభ్యర్థులకు అనుబంధంగా ఉండొద్దని తెలిపారు. ఈవీఎం, వీవీ ప్యాట్‌లపై పీవో, ఏపీవోలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. నర్సంపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో కృష్ణవేణి, ఏఆర్వోలు విశ్వప్రసాద్, కిరణ్‌కుమార్, పీవో, ఏపీవోలు ఉన్నారు.



పీవో, ఏపీవోల ఎన్నికల శిక్షణలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య

# అభివృద్ధి చేసిన 'పెద్ది'కి మద్దతు తెలపాలి

- జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న
- గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం



రంగాపురంలో కూలీలతో కలిసి కలుపు తీస్తూ ఓటు అడుగుతున్న జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న

నర్సంపేట రూరల్, నవంబర్ 20: నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మద్దతు తెలపాలని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న అన్నారు. మండలంలోని ముత్తోజిపేట, రాజుపేట, ఇప్పల్‌తండా, కొండ సముద్రంతండా, హనుమాన్‌తండాల్లో జడ్పీ ఫ్లోర్‌లీడర్ స్వప్న ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు సీఎం కేసీఆర్ వారెంటీ అని, నర్సంపేటకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గ్యారెంటీ అన్నారు. ఎన్నికల్లో ప్రతిపక్షాలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, సర్పంచ్‌లు గోలి శ్రీనివాస్‌రెడ్డి, దస్రూ, సుజాత, రైతు సమితి మండల కన్వీనర్ మోతె జయపాల్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జిలు మచ్చిక నర్సయ్యగౌడ్, తాళ్లపెల్లి రాంప్రసాద్, కడారి కుమారస్వామి ఉన్నారు.

### కాంగ్రెస్ అభ్యర్థికి తగినబుద్ధి చెప్పాలి

ఖానాపురం: అహంకార పూరితంగా మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డికి ప్రజలు ఎన్నికల్లో తగినబుద్ధి చెప్పాలని జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న అన్నారు. ఆమె సోమవారం మండలంలోని ధర్మారావుపేట, బుధరావుపేట, మంగళవారిపేట, రంగాపురం, కొత్తూరు, రాగంపేట, ఖానాపురం, అశోక్‌నగర్ గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పెద్ది స్వప్న మాట్లాడుతూ 70 ఏళ్లలో ఏ నాయకుడు చేయలేని పాకాలకు గోదావరి జలాలను పెద్ది ఒక్కసారి గెలిచి తీసుకువచ్చారని తెలిపారు. నాడు హేళనగా మాట్లాడిన కాంగ్రెస్ నాయకుల భూములకు సైతం నేడు పాకాల జలాలు పారుతున్నాయని చెప్పారు. అభివృద్ధి చేసే నాయకులను గౌరవించాలని కాంగ్రెస్ నాయకులకు హితవుపలికారు. ఏ గ్రామంలో చూసినా సీసీ రోడ్లతో కళకళలాడుతున్నాయని తెలిపారు. ఇదంతా బీఆర్ఎస్ ప్రభుత్వం, పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసిన అభివృద్ధికి నిదర్శనమన్నారు. దళితబంధుతో దళితుల కుటుంబాల్లో వెలుగులు వచ్చాయన్నారు. అభివృద్ధి పనులు చేసి నిత్యం అందుబాటులో ఉండే నాయకుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి కారు గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీ గెలిపించి, రెండోసారి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కుందెనపల్లి శైలజ, అన్నం నిర్మల సర్పంచ్‌లు కాస ప్రవీణ్‌కుమార్, వెన్ను శృతి, పూర్ణచందర్, రమేశ్‌నాయక్, కందిక నరేశ్, బూస రమ, అశోక్, వెంకటేశ్వర్లు, బాలు, నాగరాజు, రాజశేఖర్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థిని మరోసారి ఆశీర్వదించాలి

నర్సంపేట, నవంబర్ 20: బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీ కిషన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని వివిధ వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్దిని గెలిపించడం వల్ల విజన్‌తో అభివృద్ధి చేస్తారని తెలిపారు. అయిదేళ్లుగా కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మెడికల్ కళాశాల, జిల్లా స్థాయి ఆస్పత్రి, క్రిటికల్ కేర్ యూనిట్, తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్, పల్లె దవాఖానలు, హార్టీకల్చర్ రీసెర్చ్ సెంటర్‌ను మంజూరు చేయించారని తెలిపారు. కౌన్సిలర్లు దేవోతు తిరుమల సదానందం, నాగిశెట్టి పద్మప్రసాద్ పాల్గొన్నారు.

### ఊరూరా ప్రచారం

నర్సంపేట రూరల్: బీఆర్ఎస్ ప్రచారం మండలంలో సోమవారం ఊరూరా జోరుగా కొనసాగింది. నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. గురిజాలలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు అల్లి రవి, క్లస్టర్ ఇన్‌చార్జిలు గొడిశాల సదానందంగౌడ్, బండారు రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ ఆకుల రమేశ్‌గౌడ్, మోటూరి రవి, పత్రి కుమారస్వామి, అన్న రాజమల్లు ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఓటర్లకు అందించారు. పట్టణంలోని సర్వాపురం 4వ వార్డులో గడపగడపకు బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు సంపంగి సాలయ్య, ముఖ్యనాయకులు రాపోలు వెంకటస్వామి, రాపోలు శ్రీను, సమ్మయ్య, నాగేంద్రబాబు, నాగరాజు, మురళి, సంపత్, కుమారస్వామి ఆధ్వర్యంలో ప్రచారం జరిగింది. ఆకులతండాలో మాజీ సర్పంచ్ కిషన్, శంకర్‌లింగం, కుమారస్వామి, ఈర్య, రమేశ్, వెంకట్, ఇప్పల్‌తండాలో సర్పంచ్ బానోత్ సుజాత-శంకర్‌నాయక్ ప్రచారం నిర్వహించారు.

### నెక్కొండలో..

నెక్కొండ: నెక్కొండలో సొసైటీ చైర్మన్ మారం రాము ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హయాంలో నియోజకవర్గ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. బీఆర్ఎస్ నాయకులు దుగ్గి వెంకట్‌రెడ్డి, కందిక శ్రీను, మైదం రాజు, ఎండీ రఫీ, కొంగర సూర్యారావు పాల్గొన్నారు.




నర్సంపేట: దేవోజు తిరుమల సదానందం ప్రచారం



నర్సంపేట రూరల్ : సర్వాపురం 4వ వార్డులో..



నర్సంపేట: పదోవార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు



నర్సంపేట రూరల్ : గురిజాలలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



నెక్కొండలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో సొసైటీ చైర్మన్ మారం రాము



పెద్ది గెలుపు కోసం రేలకుంట దళిత కాలనీలో ప్రచారం చేస్తున్న మండల ఎస్సీ సెల్ నాయకులు

# దళితులందరూ 'పెద్ది'ని గెలిపించాలి

**నల్లబెల్లి మండల ఎస్సీ సెల్ కన్వీనర్ బట్టు సాంబయ్య**

నల్లబెల్లి, నవంబర్ 20: దళితులందరూ బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల ఎస్సీ సెల్ మండల కన్వీనర్ బట్టు సాంబయ్య పిలుపునిచ్చారు. పెద్ది గెలుపే ధ్యేయంగా మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేస్తున్న ఆయన సోమవారం రేలకుంట దళిత కాలనీలో నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో దళితుల అభ్యున్నతికి కృషిచేసిన దాఖలాలు లేవన్నారు. సీఎం కేసీఆర్ నిరుపేద దళిత కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు దళితబంధు పథకాన్ని అమలు చేశారని తెలిపారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టు ద్వారా అర్హులైన దళిత కుటుంబాలకు పాడి గేదెలను పంపిణీ చేశారని పేర్కొన్నారు. దళిత కాలనీలకు సీసీ రోడ్డు, తాగునీరు, విద్యుద్దీపాల అలంకరణ చేయడంతోపాటు ఇండ్లు లేని నిరుపేదలకు గృహలక్ష్మి పథకాలను మంజూరు చేశారని తెలిపారు. ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎస్సీ సెల్ నాయకులు పరికి కోర్నేల్, అడ్డ రాజు, పరికి నవీన్, బొట్ల శ్రీనివాస్, బొమ్మకంటి అనిల్, పోడేటి సాగర్, పోలెపాక అరుణ్, పెండ్యాల రమేశ్, కోడెపాక రాజయ్య, మల్లయ్య, రవి, సామేల్ పాల్గొన్నారు.